ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.18.02.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రెండు రోజుల తొలి సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ - షీల్డ్ సదస్సు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉదయం హైదరాబాద్ HICC లో ప్రారంభించారు.
2. రాష్ట్రంలో నూనె గింజలు, కూరగాయలు సాగు చేసే రైతులకు మరింత మేలు చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.
3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు, ఉద్యోగులకు ఇప్పటివరకు పెద్దగా లబ్ది చేకూరింది లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.
4. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పోలింగ్ కు సమయం సమీపిస్తుండటంతో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు.

--------------------

**SHIELD- సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్:**

రెండురోజుల తొలి సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ - షీల్డ్ సదస్సు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉదయం హైదరాబాద్ HICC లో ప్రారంభించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB), సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్

(SCSC) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో 450 మంది పైగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిపుణులు, అధికారులు, ఇతర సైబర్ భద్రతా భాగస్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సైబర్ ఫ్యూజన్ సెంటర్, సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సదస్సులో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ డీప్ ఫేక్ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**------------(బైట్ శ్రీధర్ బాబు)-------------**

ట్రాయ్ మాజీ అధ్యక్షులు RS శర్మ మాట్లాడుతూ, UIDAI వ్యవస్థ రూపకల్పనలో తీసుకున్న జాగ్రత్తల కారణంగా ఆధార్ డాటా సురక్షితంగా ఉందని, ఇప్పటి వరకూ సైబర్ ముప్పు ఎదుర్కోలేదని పేర్కొన్నారు. అంతకు ముందు, జాతీయ సైబర్ సెక్యూరిటీ సమన్వయ కర్త, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి లెఫ్టినెంట్ జనరల్ MU నాయర్ మాట్లాడుతూ, సైబర్ భద్రత మౌలిక సదుపాయాల వాతావరణం ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందని అన్నారు.

**MSL**

---------------------

**వ్యవసాయం:**

రాష్ట్రంలో నూనె గింజలు, కూరగాయలు సాగు చేసే రైతులకు మరింత మేలు చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నూనె గింజలు, కాయగూరలు,

తోట పంటల విస్తరణ పెంచే చర్యల పై మంత్రి ఈ రోజు హైదరాబాద్ లో సమీక్ష చేపట్టారు. రాష్ట్రంలో పామ్ ఆయిల్ ప్రగతి, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ద్వారా ఫ్యాక్టరీల ఏర్పాటు, సాగు విస్తీర్ణం పెంచే దిశగా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి చర్చిస్తున్నారు. పామ్ ఆయిల్ సాగు విస్తరణ, రైతులకు అందించాల్సిన ప్రోత్సాహకాలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, మార్కెటింగ్ సదుపాయాలు ప్రభుత్వ సహాయ సహకారాలు లాంటి పలు అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి.

**(MSL)**

---------------------

**ఈటల-ఖమ్మం**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు, ఉద్యోగులకు ఇప్పటివరకు లబ్ది చేకూరింది లేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఈరోజు ఖమ్మంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డికి మద్దతుగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు 12 లక్షల రూపాయల వరకు పన్ను మినహాంపు కల్పించిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

**(PTC, Khammam)**

---------------------

**మండలి -ప్రచారం**

రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పోలింగ్ కు సమయం సమీపిస్తుండటంతో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. అభ్యర్థుల తరఫున బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలతో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి పోలింగ్ ఈ నెల 27న జరుగుతాయి. కాగా, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల తుది జాబితా వివరాలను ఎన్నికల అధికారి పమెల సత్పాతి ఒక ప్రకటనలో వెల్లడించారు. కాగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది అభ్యర్థులు బరిలో ఉండగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై మా కరీంనగర్ ప్రతినిధి సంపత్ కుమార్ అందిస్తున్న మరిన్ని వివరాలు..

**----------(బైట్)--------------**

**(పిటిసి, కరీంనగర్ )**

-------------------

**పెద్దగట్టు జాతర**

సూర్యాపేట జిల్లా దురాజుపల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఘనంగా జరుగుతోంది. మూడవ రోజు నేడు చంద్రపట్నం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. చౌడమ్మ తల్లికి బోనం చెల్లించుకోవడానికి తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.

**Byte.... తేజస్ నందలాల్ పవార్ జిల్లా కలెక్టర్**

**((Suryapet/PTC)**

----------------------

**సిరిసిల్ల ఎమ్మెల్సీ ప్రచారం**

మరోవైపు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో జోరుగా సాగుతోంది.

**(పీటీసీ, సిరిసిల్ల)**

-----------------

మహాశివరాత్రి ఏర్పాట్లు-వరంగల్ కలెక్టర్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం తో పాటు ఉత్సవాలు జరిగే దేవాలయాలలో ఎటువంటి ఇబ్బందులు

లేకుండా ఏర్పాట్లు చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు .మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై అధికారులతో ఈ రోజు సమీక్షించారు.

**(వరంగల్ జిల్లా పి టి సి)**

----------------------------

**నాగర్ కర్నూల్-నల్లమల**

మహా శివరాత్రి పార్వదిన సందర్బంగా శ్రీశైలం వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ఈనెల 23వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు 24 గంటల పాటు నల్లమల అభయారణ్యం గుండా వాహనాలను అనుమతించాలని అటవీ శాఖ అధికారులు నిర్ణయించారు. వన్యప్రాణుల సంరక్షణ నిమిత్తం శ్రీశైలం జాతీయ రహదారి మార్గాన రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఎలాంటి వాహనాలకు అనుమతి లేదు. అయితే, శివరాత్రి సందర్భంగా మినహాయింపునిస్తూ వాహనాలకు అనుమతిస్తామని అమ్రాబాద్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి రామూర్తి తెలిపారు.

**( PTC నాగర్‌కర్నూల్ జిల్లా)**

--------------------------

**ఈటల-సూర్యాపేట**

ప్రపంచ దేశాల ఆకలి తీర్చే సత్తా భారత్ కు ఉందని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో నిన్న రాత్రి నిర్వహించిన

వికసిత్ భారత్ వికసిత్ బడ్జెట్ - 2025 పై విశ్లేషణ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో కోట్ల మంది ప్రజలకు ఉచిత బియ్యం అందజేసిన ఘనత నరేంద్ర మోదీ నేత్రుత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు.

**(పీటీసీ, సూర్యాపేట)**

--------------------------